**విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.19-12-2020న శనివారం సాయంత్రం గం.04-30 ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/99- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కబేళాను ఒక సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.09-09-2020న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.10-09-2020న సాక్షి దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము టెండరు షెడ్యూల్ కొనినప్పటికీ, ది.25-09-2020న జరిగిన టెండరు-కం-బహిరంగ వేలములో ఒకరు మాత్రమే టెండరు నందు పాల్గొనియున్నారు. వారు ఆఫర్ చేసిన అద్దె మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వరుస నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలము నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | EMD Rs. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ స్వర్ణ నాగరాజు, భవానీపురం, విజయవాడ. | 18,15,000 | **23,23,333/-** | -- | 4,60,000/- |

సింగిల్ టెండరు అయినప్పటికీ ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూపై అదనముగా రూ.5,08,333/-లు (Rs.23,23,333 – Rs.18,15,000 = 5,08,333/-) వచ్చినందున శ్రీ స్వర్ణ నాగరాజు, భవానీపురం, విజయవాడ వారి టెండరును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(N5-111007/2014 – E.No.131048)

2/100- Read the Standing Committee Resolution No.1/1600, dt.28-02-2014 in which the it was resolved to allot an extent of 4,320 Sq.ft in the 1st floor of A-Block of IGMS Shopping Complex to the Principal, Dr.NRS Govt. Ayurvedic College, Vijayawada on a monthly rent of Rs.7/- per Sq.ft. i.e., 4,320 x 7 = Rs.30,240/- for a period of 2 years from 04-06-2013 to 03-06-2015, in terms of G.O.Ms.No.63, Finance (EXPR.PW) Department dt.18-04-2011.

Since from the allotment they are continuing in the said premises and paying rent @ Rs. 7/- per Sq.ft.

Read the Government orders in G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department dt.07-03-2016 in which the Government revised the rent payable by the Government Department to that of Rs.15/- per Sq.ft. with an escalation of 5% for block of every 2 years.

Read the Office proposal for ratification of the action that has been taken in continuing the Principal, Dr.NRS Govt. Ayurvedic College, Vijayawada in the aforesaid premises and to collect the revised rate of rent as per the G.O.Ms.No. 37, Finance (FMU-TR&B) Department dt.07-03-2016 as mentioned detailed in the below statement.

| Lease period | Extent of leased premises | Rent per month per Sft. as fixed by the Government Rs. | Total amount payable as rent Rs. | Remarks |
|---|---|---|---|---|
| 04-06-2013 to 03-06-2015 | | 7/- | 30,240/- | |
| 04-06-2015 to 06-03-2016 | | 7/- | 31,752/- | 5% escalation on completion of 2 years block period |
| 07-03-2016 to 06-03-2018 | 4320 Sft. | 15/- | 64,800/- | |
| 07-03-2018 to 06-03-2020 | | 15/- | 68,040/- | 5% escalation on completion of 2 years block period |
| 07-03-2020 to 06-03-2022 | | 15/- | 71,442/- | 5% escalation on completion of 2 years block period |

(Rc.N5-121396/2014 – E.No.854445)

3/101- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందలి డివిజన్ నెం.13 లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల వినయఘుర్ అపార్ట్ మెంట్ నందు నగరపాలక సంస్థకు చెందిన 15 ప్లాట్స్ ను విజయవాడ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన నేపధ్యంలో వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చు నిమిత్తం సదరు ప్లాట్స్ ను రిజర్వులో వుంచడమైనది. సదరు ప్లాటులలో 3 బెడ్ రూమ్ లు గల ప్లాటునకు రూ.15,000/- చొప్పున మరియు 2 బెడ్ రూమ్ లు గల ప్లాటునకు రూ.12,000/- చొప్పున నెల అద్దెగా నిర్ణయిస్తూ, ది: 30-07-2015న జరిగిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.128 నందు నిర్ణయించుట జరిగింది.

మరియు, వివిధ శాఖాధిపతులకు చెందిన అధిపతుల యొక్క HRA ను పరిగణనలోకి తీసుకొని ఏది తక్కువ అయితే దానిని మాత్రమే నెల అద్దెగా పరిగణించవలసినదిగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.9/219, తేది.08-10-2015 నందు నిర్ణయించుట జరిగింది.

అందుపై, బృందావన్ కాలనీ లో గల వినయఘుర్ అపార్ట్ మెంట్ నందు గల ప్లాట్ నెం.101 ను శ్రీ టి.తిరుమల రావు, గౌరవ 3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (మొబైల్), వారు ది:15-07-2020న ఖాళీ చేయగా, శ్రీ యు.రామ మోహన్ గౌరవ 3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (మొబైల్), మున్సిపల్ కేసేస్ విజయవాడ వారు సదరు ప్లాటు నందు ది:21-07-2020న చేరినానని తెలియజేస్తూ, వారి యొక్క HRA మరియు అదనపు HRAను నెల అద్దెగా చెల్లించుటకు అంగీకారము తెలిపినారు.

కావున, శ్రీ యు.రామ మోహన్ గౌరవ 3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ (మొబైల్), మున్సిపల్ కేసేస్ విజయవాడ వారి HRA రూ.6986/- మరియు అదనపు HRA రూ.2000/- పెరసి మొత్తం రూ.8986/- లను నెల అద్దెగా నిర్ణయించుటకుగానూ, స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-113935/2020 – E.No.855557)

4/102- విజయవాడ నగరపాలక సంస్థ, జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకము క్రింద రామలింగేశ్వర నగర్ నందు రూ.15 కోట్ల అంచనాతో 20 MLD సామర్ధ్యము గల సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించడమైనది. ఈ ప్లాంట్ నిర్మాణము మెస్సర్స్ రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ వారు చేపట్టి, 2014 డిసెంబర్ కు ప్లాంట్ నిర్మాణము పూర్తి చేయడమైనది. అగ్రిమెంట్ ప్రకారము సదరు ఏజెన్సీ వారు 5 సంవత్సరముల పాటు ప్లాంట్ నిర్వాహణ (Operation & Maintenance) కూడా చేయవలసియున్నది. ఈ క్రమములో సదరు ఏజెన్సీ వారు ప్లాంట్ నిర్వాహణ చేయుట జరుగుచున్నది. ఈ ప్లాంట్ నిర్వహణకు సంబంధించి మెస్సర్స్ రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి కాలపరిమితి తేది.31-08-2020 తో ముగుస్తున్న దృష్ట్యా, సదరు ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు నగరపాలక సంస్థ చేపట్టవలసియున్నది.

ఈ పరిస్థితులలో 10 నెలల పాటు పై తెలిపిన 20 MLD సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణను 'e' procurement టెండర్ ప్రక్రియ ద్వారా అనుభవము గల ఏజెన్సీతో నిర్వహించుటకు ప్రతిపాదనలు చేయడమైనది. ఈ 10 నెలల నిర్వహణకు అవసరమగు సిబ్బంది జీతభత్యములు, కెమికల్స్ మరియు ఇతర సామాగ్రితో కలుపుకొని రూ.34,51,000/- లుగా అంచనాలు తయారు చేయడమైనది.

కావున, రామలింగేశ్వర నగర్ నందలి 20 MLD సామర్ధ్యము గల సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు తేది.01-11-2020 నుండి 10 నెలల పాటు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణముగా నిర్వహణకు అవసరమగు ఖర్చు రూ.34,51,000/- లకు తయారుచేసిన అంచనాల ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.EE3/114582/2020)

5/103- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల IGMS కాంప్లెక్స్ నందు మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు 3వ అంతస్తుల నందు VBM కాలేజి కమిటీ, విజయవాడ వారికి కేటాయించిన లీజు ప్రాంగణము యొక్క లీజు కాలపరిమితి ది.31-10-2020 నాటితో ముగియుచున్నందున వారు తమ లీజు కాలమును మరొక 3 సంవత్సరములు పొడిగించమని కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల IGMS కాంప్లెక్స్ నందు మొదటి అంతస్తు నందు 1200 చ.అ., రెండవ 5600 అంతస్తు నందు చ.అ., మరియు 3వ అంతస్తు నందు 13348 చ.అ. వెరశి మొత్తం 20148 చ.అ. ప్రాంగణమును VBM కాలేజి వారికి ది.01-11-2011 నుండి ఈ క్రింది పట్టికలో తెలియజేసిన విధముగా ప్రతి 3 సంవత్సరములకు వారు చెల్లించు అద్దెపై 33 1/3% చొప్పున మరియు అమలులో వున్న సర్వీస్ టాక్స్, GSTల ప్రకారము పెంచుతూ, ది.31-10-2020 వరకు లీజు పొడిగించడమైనది.

| లీజు ప్రాంగణము | లీజు కాలము | సం.నకు అద్దె | SCR No. Dt. |
|---|---|---|---|
| VMC వారి IGMS కాంప్లెక్స్ లో గల మొదటి అంతస్తు నందు 1200 చ.అ., రెండవ అంతస్తు నందు 5600 చ.అ., మూడవ అంతస్తు నందు 13348 చ.అ. వెరశి మొత్తం 20148 చ.అ. | 01-11-2011 to 31-10-2014 | 1,30,288/- | 406, 11-02-2009 |
| | 01-11-2014 to 31-10-2017 | 1,73,713/- | 486, 14-11-2014 |
| IGMS కాంప్లెక్స్ నందు మొదటి అంతస్తు నందు 500 చ.అ., రెండవ అంతస్తు నందు 5600 + 702 = 6,302 చ.అ., మరియు 3వ అంతస్తు నందు 13348 చ.అ. వెరశి మొత్తం 20,150 చ.అ. | 01-11-2017 to 31-10-2020 | 2,31,612/- | 367, 11-09-2018 |

VBM కాలేజి వారు చెల్లించవలసిన అద్దెను ది.31-10-2020 వరకు సకాలములో చెల్లించియున్నారు. బకాయిలు ఏమియూ పెండింగులో లేవు.

కావున, VBM కాలేజి వారికి కేటాయించబడిన లీజు ప్రాంగణము అనగా (IGMS కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు 500 చ.అ., రెండవ అంతస్తు నందు 5600 + 702 = 6,302 చ.అ., మరియు 3వ అంతస్తు నందు 13348 చ.అ. వెరశి మొత్తం 20,150 చ.అ.) పై ప్రస్తుతము వారు చెల్లించుచున్న అద్దెపై అనగా రూ.2,31,612/-లపై 33 1/3% చొప్పున పెంపు రూ.77,196/-లతో కలిపి రూ.3,08,808/-లు మరియు అమలులో గల GST @ 18% రూ.55,585/-లతో మరొక 3 సంవత్సరములు అనగా ది.1-11-2020 నుండి ది.31-10-2023 వరకు VBM కాలేజి వారికి లీజును పొడిగించుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-25410/2002 – E.No.357751)

6/104- విజయవాడ నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ప్రాజెక్ట్ డివిజన్-III (పార్క్స్) సెక్షన్ నందు భవానీపురం ప్రాంతములో గల F1H2O పార్కు లో వున్న మొక్కలు, ఆట మరియు జిమ్ పరికరములు, వాటర్ ఫౌంటైన్స్ మొదలగు వాటికి రక్షణ కొరకు సెక్యూరిటీ గార్డ్స్- 4 గురు పనిచేయుచున్నారు. వీరి కాల పరిమితి లెటర్ ఆఫ్ ఆక్సెప్ట్ న్స్, తేది.08-10-2019 ననుసరించి (12 నెలల కాలపరిమితి గాను 01-11-2019 నుండి 31-10-2020) ది.31-10-2020 నాటికి కాలపరిమితి ముగియుచున్నందు వలన, ప్రస్తుతం వీరి సేవలు మరియొక సంవత్సర కాలమునకు అవసరమై యున్నవి.

ప్రస్తుతం, విజయవాడ నగరపాలక సంస్థలో F1H2O పార్కు ప్రఖ్యాతి గాంచినది మరియు హైదరాబాద్ కు వెళ్ళే మార్గములో వున్నది కావున సెక్యూరిటీ గార్డ్స్- 4 గురి యొక్క సేవలు మరియొక సంవత్సర కాలమునకు అవసరమైయున్నందున పనికి ఎదురుగా చూపబడిన ప్రకారము అంచనాలు తయారు చేయబడినవి.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Engaging Security Guards for maintenance of F1H2O Park in Bhavanipuram area for a period of 12 months i.e. from 01-11-2020 to 31-10-2021 in Circle-I area | 6.99 |

కావున, పైన తెలిపిన పనిని చేయుటకు గల అంచనా మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వినియోగించుటకు ప్రతిపాదనలు మరియు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము ముందు ఉంచడమైనది.

(Rc.E3-PD-III(Parks)-117351/2020)

7/105- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 ఏరియా నందు రాజ్ భవన్ లో 10 మంది సిబ్బందితో గ్రీనరీ విధులు నిర్వహించుట జరుగుచున్నది.

సదరు సిబ్బంది సరఫరా చేయుచున్న M/s. Yaswanth Facility Services వారి కాల పరిమితి తేది.23-07-2020 నాటికి ముగిసినది. సదరు వర్కర్స్ సేవలు అవసరమై ఉన్నందున ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారి ద్వారా E-Procurment టెండర్లు ఆహ్వానించారు. సదరు టెండర్ లో M/s. Gurkhas Security Services వారు దాఖలు చేసిన రేటు ప్రకారం 6 నెలల కాలం అనగా 24.07.2020 నుండి 23.01.2021 వరకు M/s. Gurkhas Security Services వారికి కేటాయించుట జరిగినది. ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయడమైనది.

| VIJAYAWADA MUNICIPAL CORPORATION | | | | | |
|---|---|---|---|---|---|
| **DETAIL CUM ABSTRACT ESTIMATE** | | | | | |
| **Name of the work :: Supply of Un-Skilled Workers to maintenance of greenary at Raj Bhavan for six months.** | | | | | |
| **Estimate Value** | | **9.00 Lakhs** | | | |
| Sl. No | Category | No. of Workers | Months | Rate / Per Month | Amount in Rs. |
| 1 | Un-Skilled Workers for 10 No.s under regular day shift | 10 | 6 | 12000.00 | 7,20,000.00 |
| | Total | | | | 7,20,000.00 |
| | Add Provision for ESI @ 3.25% | | | | 23,400.00 |
| | Add Provision for EPF @ 13.00% | | | | 93,600.00 |
| | Add Tender Premium @ 5.00% | | | | 36,000.00 |
| | Provision for equipment for the Workers | | | | 27,000.00 |
| | **Grand Total** | | | | **9,00,000.00** |

పై తెలిపిన విధముగా 10 మంది వర్కర్లకు 6 నెలల కాలమునకు అనగా 24.07.2020 నుండి 23.01.2021 వరకు కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.12000/- చొప్పున M/s. Gurkhas Security Services వారికి కేటాయించుట మరియు ది.24.07.2020 నుండి 30.09.2020 వరకు చెల్లించుట జరిగినది. కావున ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుటకు గాను మరియు ది.01-10-2020 నుండి 23-01-2021 వరకు చెల్లించుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.H1-109655/20)

8/106- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు 2 నందు అస్సెస్మెంట్ నెం.107314114 మరియు అస్సెస్మెంట్ నెం.1073141086 గల ది నోవోటేల్ హోటల్ M/s. వరుణ్ కన్స్ట్రక్షన్ (P) లిమిటెడ్ గల ఆస్తికి డైరెక్టర్ అయిన శ్రీ వి. ప్రభు కిషోర్ గారు తన అర్జీ నందు నోవోటేల్ హోటల్ M/s. వరుణ్ కన్స్ట్రక్షన్ (P) లిమిటెడ్ నందు సివరేజ్ ట్రీట్ మెంటు ప్లాంటును ఏర్పాటు చేసుకున్నట్లుగాను మరియు రెయిన్ వాటర్ హార్వెస్ట్ ను కూడా కలిగి ఉన్నదున ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన G.O.Ms.No.678, MAUD (M) డిపార్టుమెంటు ది. 07-09-2007 క్లాజ్ 18 ప్రకారము ఆస్థి పన్ను నందు 10% (పది శాతం) మినహాయింపు యివ్వవలసిందిగా కోరుచూ అర్జీ దాఖలు చేసియున్నారు.

2 వార్డు లోని అస్సెస్మెంట్ నెం.107314114 గల ఆస్తికి అర్ధ సంవత్సరమునకు పన్ను రూ.2,92,737/- మరియు అస్సెస్మెంట్ నెం.1073141086 గల ఆస్థి అర్ధ సంవత్సరమునకు పన్ను రూ.6,30,477/- M/s. వరుణ్ కన్స్ట్రక్షన్ (P) లిమిటెడ్ (ది నోవోటేల్ హోటల్ ) యం.డి శ్రీ వి. ప్రభు కిషోర్ గారి పేరుతో రికార్డు లో కలదు.

సదరు అర్జీని పరిశీలించి రిమార్కుల కొరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-III గారిని కోరగా M/s. వరుణ్ కన్స్ట్రక్షన్ (P) లిమిటెడ్ నందలి బేస్ మెంటు 3 నందు 50 KL కెపాసిటీ గల (STP) సివరేజ్ ట్రీట్ మెంటు ప్లాంటు నిర్మించుకొని దానిని రీ సైక్లింగ్ పద్ధతిని తిరిగి టాయిలెట్స్ నందు, మరియు చిల్లింగ్ ప్లాంట్ల కొరకు వాడుకొనుచున్నట్లుగా తెలియచేస్తూ, అంతే కాకుండా (RWHS) రెయిన్ వాటర్ హార్వెస్ట్ ఏర్పాటు కూడ సదరు బిల్డింగ్ నందు కలదని వారి రిమార్కుల నందు తెలిపినారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే జారీ చేయబడిన G.O.Ms.No.678 MAUD (M) డిపార్టుమెంటు ది. 07-09-2007 క్లాజ్-18 ప్రకారము సివరేజ్ ట్రీట్మెంటు ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ఆ నీటిని రీ సైక్లింగ్ కి తిరిగి వాడుకొనటమే కాకుండా, రెయిన్ వాటర్ హార్వెస్ట్ సదుపాయము గల మాల్స్ కు వారి యొక్క ఆస్థి పన్ను నందు 10% రిబేటు ఇచ్చే అవకాశము కలదు.

అస్సెస్మెంట్ నెం.107314114 మరియు 1073141086 గల ఆస్తికి ఈ దిగువ చూపిన విధంగా 01.04.2019 నుండి సంవత్సరమునకు గాను 10% మినహాయింపు ఇవ్వవలసియున్నది.

| Sl.No | Asst.No | Name of the Assess | Half year tax | Rebate (10 %) | Yearly Tax | Rebate (10%) |
|---|---|---|---|---|---|---|
| 1 | 1073141114 | M/s. Varun Constructions Pvt. Ltd. | 2,92,737 | 29,274 | 5,85,474 | 58,548 |
| 2 | 1073141086 | M/s. Varun Constructions Pvt. Ltd. | 6,30,477 | 63,048 | 12,60,954 | 1,26,096 |
| Total | | | 9,23,214 | 92,322 | 18,46,428 | 1,84,644 |

కావున పైన తెలిపిన విధంగా అస్సెస్మెంట్ నెం.107314114 గల ఆస్తికి Rs.58,548 మరియు 1073141086 గల ఆస్తికి Rs.1,26,096 మొత్తం Rs.1,84,644/- 10% మినహాయింపు 01.04.2019 నుండి ఇచ్చు విషయములో ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘం వారి అమోదము కొరకు వుంచడమైనది.

(Rc.A12-141044/2019)

9/107- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల రైవస్ కాలువ రెండు వైపుల తుమ్మలపల్లి కళాక్షేత్రము నుండి స్వర్ణా ప్యాలెస్ బ్రిడ్జ్ వరకు గల పచ్చదనమును నిర్వహించు కాలపరిమితి 31-03-2021నకు ముగియుచున్నందున తదుపరి ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-04-2021 నుండి 31-03-2022 వరకు నిర్వహించుటకు గాను ఈ క్రింది విధముగా అంచనా వ్యయము తయారు చేసి మరియు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Maintenance of Greenery at Ryves canal Left & Right side of canal bund from Tummalapalli Kalakshetram to Swarna Palace bridge for the period of 12 months from 01-04-2021 to 31-03-2022. | 23.85 |

పైన తెలిపిన ఖర్చు రూ.23.85 లక్షలు పరిపాలన ఆమోదము కోరుచూ విషయము స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PDIII(Parks)-120827/2020)

10/108- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్ సింగ్ నగర్ డాబా కొట్లు సెంటర్ నుండి ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్ వరకు నూతనముగా అభివృద్ధి చేసిన రోడ్డు సెంట్రల్ మీడియన్ నందు, వాతావరణ సమతుల్యము, కాలుష్య నివారణ కొరకు మొక్కలు, గ్రీనరి ఏర్పాటు చేయవలసి వున్నందున తదనుసారముగా తయారు చేయబడిన అంచనా ఖర్చు రూ.30.50 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయవలసినదిగా కోరుచున్న ప్రతిపాదన ఈ క్రింద విధముగా స్టాండింగ్ కమిటీ వారి ఆమోదము కొరకు వుంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Development of greenery in Central Median from Daabakotlu Center to Inner ring road in Ajith Singh Nagar | 30.50 |

(Rc.E3.PD-III(Parks)-120728/2020)

11/109- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని హైదరాబాద్ రోడ్ వెంబడి లారీ స్టాండ్ నుండి VMC వెల్కమ్ ఆర్చ్ మరియు క్రాంబే రోడ్ స్వాతి థియేటర్ జంక్షన్ నుండి గొల్లపూడి బైపాస్ రోడ్ వరకు వున్న సెంట్రల్ డివైడర్ గ్రీనరీని ఒక సంవత్సరము కాలము పాటు నిర్వహించుటకు అనగా 01-01-2020 నుండి 31-12-2020 వరకు నిర్వహించుటకు గాను SCR.No.73, Dt.21-12-2019 ద్వారా ఆమోదము పొందియున్నది. దీని కాలపరిమితి ముగియుచున్నందున మరలా ఈ క్రింది విధముగా అంచనా వ్యయము తయారు చేసి మరియు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Maintenance of Central Medians from Lorry stand to VMC welcome arch along Hyderabad road and crambay road from swathi theater junction to gollapudi by pass road in works division 1 for the period of one year in VMC (01-01-2021 to 31-12-2021) | 34.90 |

పైన తెలిపిన ఖర్చు రూ.34.90 లక్షలు పరిపాలనా ఆమోదము కోరుచూ విషయము స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PDIII(Parks)-120825/2020)

12/110- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో గల ఏలూరు కాలువ రెండు వైపుల తుమ్మలపల్లి కళాక్షేత్రము నుండి హనుమాన్ పేట బ్రిడ్జ్ వరకు గల పచ్చదనమును నిర్వహించు కాలపరిమితి 31-03-2021నకు ముగియుచున్నందున తదుపరి ఒక సంవత్సరము కాలమునకు అనగా ది.01-04-2021 నుండి 31-03-2022 వరకు నిర్వహించుటకు గాను ఈ క్రింది విధముగా అంచనా వ్యయము తయారు చేసి మరియు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Maintenance of Greenery at Eluru canal Left & Right side of canal bund from Tummalapalli Kalakshetram to Hanuman pet bridge for the period of 12 months from 01-04-2021 to 31-03-2022 | 24.20 |

పైన తెలిపిన ఖర్చు రూ.24.20 లక్షలు పరిపాలనా ఆమోదము కోరుచూ విషయము స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

(Rc.E3-PDIII(Parks)-120828/2020)

13/111- సర్కిల్ 2 పరిధిలోని ఏలూరు కాలువ వెంబడి గవర్నమెంట్ ప్రెస్ నుండి మధురా నగర్ ఫ్లై ఓవర్ వరకు గల ఆక్రమణలను గతములో తొలగించి యున్నారు. ఈ ప్రాంతములో మరలా ఎటువంటి ఆక్రమణలు జరగకుండా గవర్నమెంట్ ప్రెస్ నుండి మధురా నగర్ రైల్వే ట్రాక్ వరకు గల పాత ఫెన్సింగ్ ను తీసివేసి ఆ స్థానములో సరిహద్దు గోడను మరియు రైల్వే ట్రాక్ నుండి మధురా నగర్ ఫ్లై ఓవర్ వరకు క్రొత్తగా సరిహద్దు గోడను ఏర్పాటు చేయుటకు మరియు ఆ ప్రాంతములో మొక్కలు ఏర్పాటు, వాటికి నీటి వసతి కల్పించుటకు ఈ క్రింద చూపబడిన ప్రకారము అంచనాలు తయారు చేసి స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. In Lakhs |
|---|---|---|
| 1 | Providing boundary basement wall in place of old damaged GI Chain Link Mesh and development of plantation along Eluru Canal Bund from Govt. Press to Madhuranagar flyover in Circle-II area. | 45.00 |

కావున, పైన తెలిపిన పనిని చేయుటకు గల అంచనా వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి వినియోగించుటకు ప్రతిపాదన మరియు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము ముందు ఉంచడమైనది.

(Rc.E3- PD-III(Parks)-120826/2020)

14/112- విజయవాడ నగరపాలక సంస్థ ఫరిధిలో వివిధ ప్రదేశములలో ముఖ్య జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ చాలా కాలము నుంచి పని చేయడం లేదు దీనివలన వాహనదారులు అసౌకర్యానికి గురవుతున్నారు మరియు రోడ్డు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు అని విజయవాడ అడిషనల్ కమీషనర్ అఫ్ పోలీస్ వారు తెలిపినారు.

దీనిపై విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారి ఆదేశముల ప్రకారము ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయని 6 ప్రదేశములు అనగా ఏలూరు రోడ్ మరియు బందర్ రోడ్ నందు 1) అప్సర జంక్షన్ 2) దీప్తి కార్ ట్రావెల్స్ జంక్షన్ 3) స్వర్ణ ప్యాలెస్ జంక్షన్ 4) విజయ టాకీస్ జంక్షన్ 5) రాఘువయ్య పార్క్ జంక్షన్ 6) బందర్ లాక్స్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను రిపేర్ చేయు నిమిత్తము అధికారిత సంస్థల నుంచి కొటేషన్లను తీసుకొనబడినది.

అధికారుల ఆదేశముల ప్రకారము ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయని 6 ప్రదేశములు అనగా 1) అప్సర జంక్షన్ 2) దీప్తి కార్ ట్రావెల్స్ జంక్షన్ 3) స్వర్ణ ప్యాలెస్ జంక్షన్ 4) విజయ టాకీస్ జంక్షన్ 5) రాఘువయ్య పార్క్ జంక్షన్ 6) బందర్ లాక్స్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను రిపేరు చేయుటకు తక్కువ కొటేషన్ మరియు SSR రేట్లతో ఈ క్రింది పనికి అంచనాలను తయారు చేయడమైనది.

“Repairs to Existing Traffic Signal Systems at Apsara junction & Raghvaiah park junction Deepthi Car Travels 4 Road and Bandar Locks, Swarna Palace & Vijaya Talkies junction in Circle-2 area. Estimate Cost: 35,00,000/-

కావున ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయని 6 ప్రదేశముల రిపేరుకు అంచనా తయారు చేయగా రూ:35,00,000/- (అక్షరాల ముప్పై ఐదు లక్షలు మాత్రమే) గా వచ్చిన మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి వెచ్చించుటకు అవసరమగు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3-120710/2020)

15/113- విజయవాడ నగరములో నూతనముగా వినియోగములోనికి వచ్చిన బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ క్రింది భాగమున పిల్లర్ నెం:1 నుండి 47 వరకు అనగా S.V.S కళ్యాణమండపము నుంచి గురునానక్ రోడ్ జంక్షన్ వరకు గ్రీనరీ మరియు ల్యాండ్ స్కేపుతో సుందరీకరణ కొరకు రూ.275.00 లక్షలకు ప్రతిపాదనలు తయారీ చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారికి పంపడమైనది.

ఈ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు రూ.275.00 లక్షలకు విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుంచి ఖర్చు చేయుటకు పరిపాలన అనుమతిని మంజూరు చేయడమైనది. తదనంతరం సదరు ప్రతిపాదనలను 2020-21 సంవత్సరపు షెడ్యూల్ అఫ్ రేట్లతో సవరణ చేయు క్రమములో ఎలక్ట్రికల్ కేబుల్స్, పోస్టాప్ లైట్స్, ల్యుమినైర్లు మొదలగు ఎలక్ట్రికల్ సుందరీకరణ పనులు చేపట్టుటకు మంజూరు కావలసిన నిధులు సరిపడని కారణంగా ఎలక్ట్రికల్ సుందరీకరణ పనులు చేపట్టుటకు విడిగా అంచనా తయారు చేయడమైనది. ఈ అంచనా ప్రకారము బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ క్రింది చేపట్టుచున్న గ్రీనరీ సుందరీకరణకు ఈ క్రింది తెలిపిన పనికి అంచనా తయారు చేయడమైనది.

Providing illumination and Decorative lighting to Land scape vertical gardening from pillar No-A1 to A2 at Benz circle flyover in circle-III area. Estimate cost Rs.49.97 Lakhs.

కావున ఈ అంచనాలను రూ:49.97 లక్షలతో విజయవాడ బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ క్రింద భాగమున చేపట్టబోవు సుందరీకరణకు అవసరమగు ఎలక్ట్రికల్ పనులకు అవసరమగు ఖర్చును నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుంచి వెచ్చించుటకు అవసరమగు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

(ఆర్.సి.ఇ3-118641/2020)

16/114- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు 4 గురు గ్రాడ్యుయేట్ ఇంజనీర్లను స్థాయి సంఘము వారి S.C.R No.60, తేది.27-07-2020న ఒక్కొక్కరికి నెలకు రూ.22,920/- చొప్పున ది.01-04-2020 నుండి ది.31-03-2021 వరకు కొనసాగించుటకు ఆమోదము తెలిపినారు.

విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగు విభాగము నందు వీరి సేవలు అవసరత దృష్ట్యా 01-04-2021 నుండి 31-03-2022 వరకు వీరిని కొనసాగించుటకు పూర్వము స్టాండింగ్ కమిటీ వారు ఆమోదించిన రేటు నెలకు ఒక్కొక్కరికి రూ.22,920/- చొప్పున ఇ.ఎస్.ఐ @4.75%, ఇ.పి.యఫ్ @13% మరియు కాంట్రాక్టర్ కమిషను @ 5% తో కలిపి రూ.13,51,000/- అంచనాలను తయారు చేసి, ఈ మొత్తమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఇచ్చుటకు మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించటమైనది.

(ఆర్.సి. సి.ఇ/ఇ ఇ–III/106605/2015)

17/115- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సరాసరి ప్రతి రోజు 550 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఆ చెత్తను సేకరించి సింగ్ నగర్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల నుండి పాతపాడు డంపింగ్ యార్డ్ కు తరలించుట జరుగుచున్నది. కానీ ప్రస్తుతము ఎక్కువగా చెత్త సేకరించుట వలన డంపింగ్ యార్డ్ నందు గుట్టలు గుట్టలుగా చెత్త పెరుగుచున్నది.

కావున రోజు వారి ప్రక్రియలో భాగంగా చెత్తను రీ సైక్లింగ్ చేయుటకు రికవరీ ఫెసిలిటీ సెంటర్ ను అజిత్ సింగ్ నగర్ నందు నిర్మించుట జరుగుచున్నది. సదరు పనిలో భాగంగా రికవరీ ఫెసిలిటీ సెంటర్ లో ప్లాట్ఫాం మరియు బేస్మెంట్ ను ఏర్పాటు చేయవలసియున్నది.

కావున అధికారుల ఆదేశాల మేరకు పైన తెలిపిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్కు ప్లాట్ఫాం మరియు బేస్మెంట్ ను ఏర్పాటు చేయుటకు గాను అంచనాలను తయారు చేయగా మొత్తము విలువ రూ.34,21,000/- గా వచ్చి యున్నది.

ఈ మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్లో ప్లాట్ఫాం మరియు బేస్మెంట్ నిర్మాణం చేయుటకు తయారు చేయబడిన అంచనా మొత్తమును రూ.34.21 లక్షలను నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు "e" ప్రొక్యుర్ మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్ .సి. వి1-121546/2020)

18/116- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ యం.మనోహర రెడ్డి, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరములు కాలము నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.201 లా (జి) డిపార్టుమెంటు, తేది.02-08-2019 లను రికార్డు చేసిన కౌన్సిల్ వారి తీర్మానము నెం.20, తేది.11-09-2019ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన సర్వీస్ మేటర్స్ లపై కోర్టు కేసులు ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు నందు వాదించుటకు గాను, శ్రీ డి. ఖాశిం సాహెబ్, అడ్వకేట్ ను స్టాండింగ్ కౌన్సిల్ గా 3 సంవత్సరములు కాలము నియమించుచూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.266 లా (జి) డిపార్టుమెంటు తేది.01-10-2019లను రికార్డు చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.80, తేది.21-12-2019 ను చదవడమైనది.

శ్రీ యం. మనోహర రెడ్డి, స్టాండింగ్ కౌన్సిల్ వారు తేది.07-11-2019 గల లేఖలో రిట్ పిటీషన్స్, రిట్ అప్పీల్స్, సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ లకు రూ.7,500/- ల చొప్పున, కంటెంప్ట్ కేసులకు రూ.15,000/- లు, బదిలీ చేసిన కేసులకు రూ.5,000/- లు, అడ్మిషన్ స్టేజీ యందు డిస్పోస్ అయిన కేసులకు రూ.7,500/- లు, కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు రూ.5,000/- లు మరియు అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ కు అడ్వకేట్ ఫీజ్ రూల్స్ ప్రకారము చెల్లించవలసినదిగా కోరియున్నారు. అదే విధముగా శ్రీ డి. ఖాశిం సాహెబ్, స్టాండింగ్ కౌన్సిల్ వారు కూడా ఫీజులు చెల్లించవలసినదిగా కోరియున్నారు.

శ్రీ యం. బాలాజీ, గత స్టాండింగ్ కౌన్సిల్ వారికి స్థాయి సంఘము వారి తీర్మానము నెం.161, తేది.21-06-2018 ప్రకారము ఈ దిగువ నమోదు చేసిన విధముగా ఫీజులు చెల్లించుట జరిగినది.

1) రిట్ పిటీషన్స్, రిట్ అప్పీల్స్, సి.ఆర్.పి., సి.యం.యస్.ఏ లకు రూ.5,000/- లు,

2) కంటెంప్ట్ కేసులకు రూ.10,000/- లు,

3) బదిలీ చేసిన కేసులకు రూ.3,000/- లు,

4) అడ్మిషన్ స్టేజీ యందు డిస్పోస్ అయిన కేసులకు రూ.5,000/- లు,

5) కేవియట్ పేటిషన్ ఫైలు చేయుటకు రూ.2,000/- లు మరియు

6) అప్పీల్ సూట్ లు, సెకండ్ అప్పీల్స్ - అడ్వకేట్ ఫీజ్ రూల్స్ ప్రకారము.

కావున, ప్రస్తుతము క్రొత్త స్టాండింగ్ కౌన్సిల్స్ వారు కోరిన ప్రకారము ఫీజుల రేట్లు పెంచే విషయము నిర్ణయించు వరకు, పై తెలిపిన స్థాయి సంఘము వారి తీర్మానము నెం.161, తేది.21-06-2018 ప్రకారము గతములోని మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వారికి ఫీజులు చెల్లించిన విధముగా, ప్రస్తుతము స్టాండింగ్ కౌన్సిల్స్ గా పనిచేయుచున్న శ్రీ యం. మనోహర రెడ్డి మరియు శ్రీ డి. ఖాశిం సాహెబ్ వారలకు ఫీజులు చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(Rc.L3-100011/18)

19/117- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రామలింగేశ్వరనగర్ 14 డివిజన్ నందు ఉన్న 20MLD STP లో 2 ఎకరాల స్థలమును క్రిస్టియన్ శ్మశాన వాటికకు కేటాయించటమైనది. ఇందు నిమిత్తము దళిత సంఘ పెద్దలు మరియు ప్రజాప్రతినిధుల కోరిక మేరకు, ఇంజనీరింగ్ అధికారులు తేది.16-07-2020న స్థలమును పరిశీలించి, అంతర్గత సిసి రోడ్లను మరియు స్థలమును గ్రావెల్ తో చదును చేయుట, మౌలిక వసతులు, నీరు మరియు మరుగుదొడ్ల నిర్మాణం, స్నానపు గదులు నిర్మించవలెనని కోరియున్నారు. మరియు కూర్మయ్యనగర్, ఇజ్రాయెల్ పేట్, వుడ్ పేట్, బాడవపేట మరియు పరిసరాలలో 14 ప్రాంతాలలో శ్మశాన వాటికలు పూర్తిగా మృతదేహాలతో నిండి ఉన్నాయి మరియు ఇప్పుడు వచ్చే మృతదేహాలను పూడ్చటకు చోటు లేదు, కొత్తగా వచ్చే మృతదేహాలను పాత సమాదులపైన పూడ్చిపెడుతున్నారు మరియు ఇటీవలి కోవిడ్-19 పరిస్థితి కారణంగా, చుట్టుపక్కల ప్రజలు కూడా ఆ భూమిలో మృతదేహాలను ఖననం చేయకూడదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల ఆ భూమిలో మృతదేహాలను పూడ్చడం కష్టముగాయున్నది అని తెలియచేయుచున్నారు.

ఇందు నిమిత్తము ఎగ్జిక్యూటివ్ అధికారివారు పరిశీలించి త్వరగా అంచనాలు తయారు చేయవలసినదిగా అధికారులను ఆదేశించియున్నారు. కావున సదరు ఆదేశములను అనుసరించి ఈ క్రింది విధముగా తెలుపబడిన పనులు, ఆయా పనులకెదురుగా చూపబడిన అంచనా విలువ ప్రకారము ప్రతిపాదనలు తయారుచేసి కౌన్సిల్ వారి ముందువుంచడమైనది.

| S. No | Div no | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 15 | Providing Infrastructure facilities to Christian Burial Ground at 20 MLD STP premises, Ramalingeswara Nagar in 15th division under Phase 1. | 39.96 |
| | | Total | **39.96** |

పైన తెలుపబడిన పనులు చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా సదరు పనులు ఆయా పనులు ఎదురుగా చూపబడిన అంచనా విలువల ప్రకారము పరిపాలనా ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరడమైనది. సదరు ఖర్చు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి భరించుటకు అనుమతి కోరడమైనది.

(Rc.EE-3/121580/2020)

20/118- శ్రీమతి ఎస్.పద్మజ వారి అర్జీ నందు గవర్నరుపేట లోని డోర్.నెం.27-37-66 నందు గల గాయత్రీ టవర్స్ లోని షాప్ నెం.19, 21.08 చ.మీ.లు గల షాపును 1995 సంవత్సరములో కొనుగోలు చేసినామని, 1-4-2014 అర్ధ సంవత్సరము నుండి కట్టడ విస్తీర్ణం చ.మీ 401.70 అని తప్పుగా చూపుతూ విధించిన ఆస్థి పన్నును సరిచేసి వారు చెల్లించిన పన్నులు సర్దుబాటు చేయవలసినదిగా కోరినారు.

విజయవాడ నగరపాలక సంస్థలోని రెవెన్యూ డేటాబేస్ ప్రకారము పరిశీలించగా శ్రీమతి ఎస్.పద్మజ పేరున వున్న అసెస్మెంట్ నెం.1073086309 గల ఆస్థికి ది.1-4-1994 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.1102/- లు ఇంటిపన్ను విధించడమైనది. తదుపరి సమగ్ర సర్వే జరిగినప్పుడు 1-4-2014 నుండి 401.70 చ.మీ కట్టడ విస్తీర్ణంతో ఆస్థి పన్నును రూ.29,508/-

లకు పెంపుదల చేయుట జరిగినది. సదరు సమగ్ర సర్వేనందు కట్టడ విస్తీర్ణం 21.08 చ.మీ బదులుగా 401.70 గా తప్పుగా నమోదు అయినది. అర్జీదారుడు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్ ద్వారా కట్టడ విస్తీర్ణం చ.మీ 21.08 లకు సరిచేసి 1-4-2016 అర్ధ సంవత్సరము నుండి ఆస్థి పన్నును రూ.29,508/-ల నుండి రూ.2,574/-లకు తగ్గించడమైనది. కనుక ఇంకను ది.01-04-2014 నుండి 31-03-2016 వరకు ఉన్న ఇంటి పన్నును రూ.29,508/-ల నుండి రూ.2,574/-లకు సవరించవలసి వున్నది.

1-4-2014 నుండి 31-3-2016 వరకు ఉన్నఆస్థి పన్ను రూ.2,574/-లకు తగ్గించుటకు ప్రస్తుత మాడ్యుల్స్ ప్రకారం సరిచేయుటకు అవకాశము లేనందున సదరు పన్ను సవరణ కొరకు CDMA వారిని స్కీన్ కేటాయించుటకు కోరుటకు, ప్రస్తుతము వరకు వున్న వడ్డీ మాఫీ చేయుటకు మరియు 24-1-2019 నుండి ఆన్ లైన్ మరియు చెక్కుల ద్వారా చెల్లించిన మొత్తము రూ.32,107/-లు ఆస్థి పన్ను వ్యత్యాసముల వలన వడ్డీ నకు జమ అయినందున, రసీదులను రద్దు పరచి ఆస్థి పన్నునకు ఈ క్రింది పేర్కొనిన విధముగా ఇంటిపన్ను సవరించవలసియున్నది.

| వ్యవధి | D.C.B ప్రకారము ఉన్న ఆస్థి పన్ను | D.C.B ప్రకారము ఉన్నవడ్డీ | చెల్లించిన వడ్డీ | సవరించవలసిన పన్ను |
|---|---|---|---|---|
| 2014-2015-1 | 29,508 | 38,837 | 32,107 | 2,574 |
| 2014-2015-2 | 29,508 | 45,075 | 0 | 2,574 |
| 2015-2016-1 | 29,508 | 40,875 | 0 | 2,574 |
| 2015-2016-2 | 29,508 | 35,835 | 0 | 2,574 |
| 2016-2017-1 | 2,574 | 3,297 | 0 | 2,574 |
| 2016-2017-2 | 2,574 | 2,256 | 0 | 2,574 |
| 2017-2018-1 | 2,574 | 2,004 | 0 | 2,574 |
| 2017-2018-2 | 2,574 | 1,836 | 0 | 2,574 |
| 2018-2019-1 | 2,574 | 1,530 | 0 | 2,574 |
| 2018-2019-2 | 2,574 | 1,224 | 0 | 2,574 |
| 2019-2020-1 | 2,574 | 918 | 0 | 2,574 |
| 2019-2020-2 | 2,574 | 612 | 0 | 2,574 |
| 2020-2021-1 | 2,574 | 255 | 0 | 2,574 |
| 2020-2021-2 | 2,574 | 0 | 0 | 2,574 |
| Total: | 1,43,772 | 1,74,554 | 32,107 | 36,036 |

D.C.B ప్రకారము ఉన్న ఆస్థి పన్ను : 1,43,772-00
సవరణ తదుపరి చెల్లించవలసిన ఆస్థి పన్ను : 36,036-00
వడ్డీని మినహాయించి మాఫీ చేయవలసిన ఆస్థి పన్ను : 1,07,736-00

కావున పై తెలిపిన ప్రకారము 1-4-2014 నుండి 31-3-2016 వరకు వున్న ఆస్థి పన్నును రూ.2574/-లుగా సరి చేయుటకు, సదరు సవరణ వలన మిగిలిన ఆస్థి పన్నును రూ.1,07,736/-లు మరియు ప్రస్తుతము వరకు వున్న వడ్డీ రూ.1,74,551/-లు మాఫీ చేసి, రసీదుల ద్వారా

చెల్లించిన మొత్తము రూ.32,107/-లు ఆస్థి పన్నునకు సర్దుబాటు చేయుటకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A6-107554/2020)

21/119- విజయవాడ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగము నందు విధి నిర్వహణలో భాగంగా అనధికార కట్టడములను నిర్మూలించుటకు గాను అక్రమ ఆక్రమణల నిర్మూలన దళ వ్యాను వర్కర్లను వినియోగించుట జరుగుచున్నది. ఇటీవల మాచవరంలో అనధికార అదనపు అంతస్తు నిర్మూలించుట కొరకు వ్యాన్ – 2 వర్కర్లను ది.19-06-2020 న సదరు అనధికార నిర్మాణపు స్లాబును, గోడలు పగలకొట్టుటకు గాను నియమించుట జరిగినది.

వ్యాను-2 నందు శ్రీ రేవూరి శ్యాం కుమార్, తండ్రి: రేవూరి జాన్సన్ అను వర్కరు పై అనధికార నిర్మాణము తొలగించు విధులలో ప్రమాదవశాత్తు జారి క్రింద పడగా సదరు వర్కరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ది.03-07-2020 న మరణించినారు.

మరణించిన శ్రీ రేవూరి శ్యాం కుమార్ (లేటు), తండ్రి: రేవూరి జాన్సన్ వ్యాను-2 వర్కర్ కడు బీద కుటుంబీకుడు, అవివాహితుడు మరియు అతని వయస్సు 21 సంవత్సరములు. ఇంకనూ అతని తల్లిదండ్రి సంరక్షణ లో వుండేవాడు. మరణించిన వ్యక్తి తల్లిదండ్రులు చిన్న చిన్న కూలి పనులు చేసుకొని జీవనం సాగించుచున్నారు. వయస్సులో పెద్దవారు. అతని కుటుంబం అతని సంపాదన మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. మరణించిన అతనికి ఒక చెల్లెలు, ఒక తమ్ముడు వున్నారు. వారు ఇంకనూ చిన్నవారు.

కావున అతని తల్లిదండ్రులు తమ బిడ్డ విధి నిర్వహణలో మరణించినందున నష్ట పరిహారము ఇప్పించవలసినదిగా కోరియున్నారు.

అందుపై పరిశీలించగా ప్రభుత్వము వారిచే జారీ చేయబడిన జి.ఓ.ఎం.ఎస్.నెం.25(ఫైనాన్స్), తేది.18-02-2019 నందు సూచనల మేరకు రూ.5.00 (అక్షరాల ఐదు లక్షల రూపాయలు) ఎక్స్ గ్రేషియా రూపములో విధి నిర్వహణలో మరణించిన శ్రీ రేవూరి శ్యామ్ కుమార్(లేటు), తండ్రి: రేవూరి జాన్సన్ యొక్క తల్లిదండ్రులకు చెల్లించుటకు గాను గౌరవ స్టాండింగ్ కమిటి వారి అనుమతి కోరుతూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.జి4-**111900/2020**)

22/120- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రకటనలపై అభివృద్ధిలో భాగంగా M/s. లీడ్ స్పేస్ సంస్థ వారికి 36 ఏరియాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేయుటకు గాను 2016-17 సంవత్సరమునకు రూ.34,83,610/- లను చెల్లించవలసినదిగా ది.18-02-2017 న అనుమతి మంజూరు చేయుట జరిగినది. కానీ సదరు సంస్థ వారు 2015 సంవత్సరములో తమ యొక్క అర్జీని దాఖలు పరచగా విజయవాడ నగరపాలక సంస్థ 2017 సంవత్సరము ప్రారంభములో అనగా ది.18-02-2017 న అనుమతి ఇచ్చియున్నారనియు కావున సంవత్సర కాలమునకు రూ.34,83,610/-లను చెల్లించలేమని 2016-17 సంవత్సరమునకు చివరి 3 నెలలకు రూ.8,70,903/-లను చెల్లించగలవారమని తెలియజేసి రూ.8,70,903/- లను చెల్లించినారు.

తదుపరి విజయవాడ నగరపాలక సంస్థ 2016-17 సంవత్సరమునకు విధించిన పన్ను రూ.34,83,610/-లను వారు చెల్లించిన చివరి 3 నెలలకు రూ.8,70,903/-లుగా డిమాండును సవరించవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ M/s. లీడ్ స్పేస్ సంస్థ వారికి ఈ క్రింది విధముగా అనుమతులు జారీ చేసియున్నారు.

| సంవత్సరము | ఏరియాలు | డిమాండు రూ.లలో | చెల్లించినది రూ.లలో |
|---|---|---|---|
| 2016-17 | 36 | రూ.34,83,610/- | రూ.8,70,903/- |
| 2017-18 | 36 | రూ.34,83,610/- | రూ.34,83,610/- |
| 2018-19 | 36 | రూ.34,83,610/- | రూ.34,83,610/- |

కావున M/s. లీడ్ స్పేస్ సంస్థ వారు కోరిన విధముగా 2016-17 సంవత్సరమునకు విజయవాడ నగరపాలక సంస్థ విధించిన సంవత్సర కాలమునకు పన్నును వారు చెల్లించిన చివరి 3 నెలలకు రూ.8,70,903/-లుగా డిమాండును సవరించు అంశముపై తగు నిర్ణయము తీసుకొనుటకు గాను గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-150092/2015)

23/121- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలోని AE–II ఎలక్ట్రికల్ విభాగము నందు భూగర్భ మురుగు నీటి పంపు సెట్ మోటార్ల నిర్వహణ నిమిత్తం కాంట్రాక్ట్ పద్ధతిపై 30 మంది కాంట్రాక్టు వర్కర్లు S.C.R నెం.157, ది: 21.06.2018 ప్రకారము పని చేయుచున్నారు. వారి యొక్క కాలపరిమితి ది.31-12-2020 తో ముగిసియున్నది. కావున ఈ 30 మంది కాంట్రాక్ట్ వర్కర్ల సేవలను మరియొక 3 నెలలు అనగా 01.01.2021 నుండి 31.03.2021 కాలం పాటు వినియోగించుటకు అంచనాలు ఈ కింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | 01.01.2021 నుండి 31.03.2021 | నెలకు నిర్ణయించబడిన వేతనం రూ. | అంచనా మొత్తము |
|---|---|---|---|---|
| 1 | AE–II ఎలక్ట్రికల్ యూ.జి.డి (30) | 30 X 3 నెలలు =90 పని నెలలు | 15000.00 | 13,50000.00 |
| | Add ఇ.ఎస్.ఐ @ 4.75% | | | 64,125.00 |
| | Add ఇ.పి.ఎఫ్ @ 13.00% | | | 1,75,500.00 |
| | కాంట్రాక్ట్ కమీషన్ @ 5.00% | | | 67,500.00 |
| | | | Total | 16,57,125.00 |
| | | | Or Say | 16,60,000.00 |

కావున పైన పేర్కొనబడిన 30 మంది కాంట్రాక్టు వర్కర్ల సేవలు 3 నెలల పాటు వినియోగించుటకు, G.O Rt. No: 30, ది: 18.01.2019 నందు కనీస వేతనము రూ:15,000/- గా ఉన్నందున అన్ స్కిల్డ్ వర్కర్లకు కూడా రూ:15,000/- చెల్లించుటకు అనుమతిని కోరుతూ పైన

పేర్కొన్న అంచనా వ్యయం రూ.16,60,000/-లు మంజూరు చేయుటకు స్థాయి సంఘము వారి ఆమోదం కోరుచూ మరియు టెండర్లు పిలుచుటకు వ్రాసిన ఆఫీస్ సూచన చదవటమైనది.

(ఆర్.సి.EE3-120435/2020)

24/122- విజయవాడ నగరములో పచ్చదనం అభివృద్ధిలో భాగంగా కొంత కాలము నుండి వినియోగంలో లేని పార్కులను అభివృద్ధి పరచుట జరిగినది. ఆ విధంగా దాసరి లింగయ్య పార్కును అభివృద్ధి చేయు పనిని సంబంధిత పార్కు సూపర్ వైజర్ అయిన శ్రీ G.రమణ గారికి కేటాయించడమైనది మరియు శ్రీ నగర్ కాలనీ పార్కు అభివృద్ధి చేయు పనిని సంబంధిత పార్కు సూపర్ వైజర్ అయిన శ్రీ M. విక్టర్ బాబు గారికి కేటాయించడమైనది. అధికారుల ఆదేశముల ప్రకారము శ్రీ G.రమణ మరియు శ్రీ M. విక్టర్ బాబు, సూపర్ వైజర్లు స్వయంగా వారికి కేటాయించిన పార్కులను అత్యంత సుందరంగా తీర్చిదిద్దినారు. కమీషనర్ గారు సదరు పార్కులను సందర్శించి అక్కడి అభివృద్ధి చూసి సంబంధిత పార్కు సూపర్ వైజర్లు అయిన శ్రీ G.రమణ మరియు శ్రీ M. విక్టర్ బాబు వారి శ్రద్ధ, నిబద్ధత, అసాధారణ ప్రతిభకు మెచ్చి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిగా ఇవ్వవలసినదిగా తెలియచేసినారు.

కావున పై తెలిపిన విధముగా శ్రీ G.రమణ, పార్కు సూపర్ వైజరు – II గారికి రూ.10,000/-లు మరియు శ్రీ M. విక్టర్ బాబు, పార్కు సూపర్ వైజరు – III గారికి రూ.10,000/-లు నగదు బహుమతిని ఇచ్చుటకు గాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-121393/2020)

25/123- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల యొక్క పన్ను బకాయిల వసూలు చర్యలలో భాగముగా కమీషనర్ గారు ది.01-10-2019న అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి సదరు బకాయిలను వెంటనే చెల్లించవలసినదిగా కోరిన మీదట సదరు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అందరు శాఖాధిపతులు తమ సంస్థలకు సంబంధించిన ఆస్తిపన్నును అపరాధ రుసుముతో కలిపి చెల్లించమని కోరుచున్నారని, కావున సదరు అపరాధ రుసుమును (వడ్డీ) మాఫీ చేయు పక్షములో సదరు ఆస్తి పన్ను బకాయిలు మొత్తము చెల్లించుటకు చర్యలు తీసుకొనగలమని కమీషనర్ గారి దృష్టికి తెచ్చియున్నారు.

అందుపై ఎం. వెంకటేశ్వర రావు, ఆయుర్వేదిక్ కాలేజీ వారు వారి ఆస్తికి సంబంధించిన ఆస్తిపన్నును 2014-2015/1 నుండి 2020-2021/2 అర్ధ సంవత్సరము వరకు అసలు మొత్తము రూ.2,47,038/-లు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించి సదరు ఆస్తిపై గల ఆస్తి పన్నుకు సంబంధించిన అపరాధ రుసుము (వడ్డీ)ను మాఫీ చేయవలసినదిగా ది.25-08-2020న లేఖ నెం.1550/A/2019 ద్వారా కోరియున్నారు. ప్రస్తుతము ఎం. వెంకటేశ్వర రావు, ఆయుర్వేదిక్ కాలేజీ వారి ఆస్తిపన్నుకు సంబంధించిన బకాయిల వివరములు ఈ క్రింద తెలియజేయడమైనది.

| Sl. No. | Name of the Assessee | Asst. No. | Period | Interest Rs. | Half Year Tax Rs. | Total Tax Rs. |
|---|---|---|---|---|---|---|
| 1 | M.Venkateswara Rao, Ayurvedic College | 1073027297 | 2014-2015/1 to 2020-2021/2 | 1,61,315/- | 2,47,038/- | 4,08,353/- |

పై విషయముల దృష్ట్యా ఎం. వెంకటేశ్వర రావు, ఆయుర్వేదిక్ కాలేజీ వారికి విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు సర్కిల్-1 నందు గల అసెస్మెంట్ నెం.1073027297నకు సంబంధించిన ఆస్తిపన్నుపై ప్రస్తుతము గల అపరాధ రుసుము (వడ్డీ) రూ.1,61,315/-లుపై పట్టికలో తెలియజేసిన విధముగా అపరాధ రుసుము (వడ్డీ) మాఫీ చేయుటకు తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసుసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎ.14-115369/2020)

26/124- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-07-2020 నుండి ది.31-07-2020 వరకు, ది.01-08-2020 నుండి ది.31-08-2020 మరియు ది.01-09-2020 నుండి ది.30-09-2020 గల తేదీలతో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

27/125- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణానది పరీవాహక ప్రాంతములోని లోతట్టు ప్రాంతములు అక్టోబర్-2020 సంవత్సరములో వరదలు వచ్చిన కారణముగా ముంపుకు గురైనందున సుమారు 6,000 మంది వరద బాధితులను విజయవాడ నగరపాలక సంస్థ పునరావాస కేంద్రములుగా ఏర్పాటు చేయబడిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పోరేషన్ స్టేడియం, పటమట జిల్లా పరిషత్ హైస్కూలు, భవానీపురం ఉర్దూ స్కూళ్ళకు తరలించుట జరిగినది. కృష్ణా జిల్లా కలెక్టరు వారి ఆదేశముల ప్రకారము వరద బాధితులకు పునరావాస కేంద్రముల నందు భోజన వసతి ది.01-10-2020 నుండి 07-10-2020 మరియు ది.14-10-2020 నుండి 25-10-2020 వరకు ఏర్పాటు చేయడమైనది.

అందుపై, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా, స్థానిక ఏజెన్సీల నుండి పొందిన 3 కొటేషన్ లలో M/s.విజయసాయి ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు అల్పాహారము రూ.40/-లు, మధ్యాహ్న భోజనము రూ.70/-లు, రాత్రి భోజనం రూ.70/-లకు సప్లై చేయుటకు అతి తక్కువ కొటేషన్ దాఖలు చేయగా, వరదబాధితులు ఎక్కువ మందికి భోజన సదుపాయము కల్పించవలసియున్నందున, ముగ్గురు (3) కొటేషనుదారులతో సంప్రదింపులు జరిపిన పిదప, అల్పాహారము రూ.30/-లు, మధ్యాహ్న భోజనము రూ.66/-లు, రాత్రి భోజనం రూ.66/-లకు సప్లై చేయుటకు అంగీకరించిన M/s.విజయసాయి ఎంటర్ ప్రైజస్ మరియు M/s.శ్రీ మాతా ఎంటర్ ప్రైజస్ వారిని ఆమోదించియున్నారు.

కృష్ణాజిల్లా కలెక్టరు వారి ఉత్తర్వులు Rc.D6-2473/2020, Dt.16-10-2020 ద్వారా అక్టోబర్-2020 కృష్ణానది వరద బాధితులకు భోజన సదుపాయములు ఏర్పాటు చేయు నిమిత్తము విజయవాడ నగరపాలక సంస్థకు రూ.40.00 లక్షలు కేటాయిస్తూ సదరు మొత్తమును తహసిల్దార్, విజయవాడ సెంట్రల్ వారి అకౌంట్ నకు జమ చేయుచూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వరదబాధితులకు భోజన సదుపాయము కల్పించిన ఏజెన్సీలకు చెల్లింపులు చేయవలసినదిగా సూచనలు జారీ చేసినారు.

M/s.విజయసాయి ఎంటర్ ప్రైజస్ వారు ది.01-10-2020 నుండి 07-10-2020 వరకు మరియు ది.14-10-2020 నుండి 25-10-2020 మరియు M/s.శ్రీ మాతా ఎంటర్ ప్రైజస్ వారు ది.01-10-2020 నుండి 07-10-2020 వరకు మరియు ది.14-10-2020 నుండి 21-10-2020 వరకు పునరావాస కేంద్రములలో వున్న వరద బాధితులకు మరియు కరకట్టపై వున్న మరికొంత మంది వరదబాధితులకు భోజన సదుపాయములు కల్పించినారని క్షేత్ర స్థాయి సూపర్ వైజరీ అధికారులు ఇచ్చిన రిపోర్టుపై రూ.39,74,790/- (GST & TDS Deduction మొత్తము రూ.1,39,118/-లతో కలిపి) ల పార్టు బిల్లులను తహసిల్దార్, విజయవాడ సెంట్రల్ వారికి పంపగా, వారు GST & TDS Deduction మొత్తము రూ.1,39,118/-లను మినహాయించి రూ.38,35,672/- లను M/s.విజయసాయి ఎంటర్ ప్రైజస్ మరియు M/s.శ్రీ మాతా ఎంటర్ ప్రైజస్ వారికి చెల్లించియున్నారు. కాగా, ఇంకనూ చెల్లించవలసిన మొత్తములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

| Sl. No | Name of the Agency | Period of food supplied | Total Amount payable Rs. | Paid by the Tahsildar, Vja. Central | | | Balance amount to be paid | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | Amount | GST @ 2% + TDS @ 1.5% | Total | Amount | GST @ 2% + TDS @ 1.5% | Total |
| 1 | M/s.Vijaya Sai Enterprises, Vja. | 01-10-20 to 07-10-20 and 14-10-20 to 25-10-20 | 53,58,000 | 29,34,951 | 106449 | 3041400 | 22,35,519 | 81,081 | 23,16,600 |
| 2 | M/s. Sri Matha Enterprises, Vja. | 01-10-20 to 07-10-20 and 14-10-20 to 21-10-20 | 21,85,890 | 9,00,721 | 32,669/- | 9,33,390 | 12,08,662 | 43,838 | 12,52,500 |
| | | TOTAL: | 75,43,890 | 38,35,672 | 1,39,118 | 39,74,790 | 34,44,182 | 1,24,918 | 35,69,100 |

పై పట్టిక నందు తెలిపిన ఇంకనూ చెల్లించవలసిన మొత్తము రూ.35,69,100/- (GST & TDS Deduction మొత్తము రూ.1,39,118/-లతో కలిపి) లను M/s.విజయసాయి ఎంటర్ ప్రైజస్ మరియు M/s.శ్రీ మాతా ఎంటర్ ప్రైజస్ వారికి కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ వారి నుండి రీయింబర్సుమెంటు (reimbursement) కు లోబడి విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లింపులు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-118157/2020)

28/126- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణానది పరివాహక ప్రాంతములోని లోతట్టు ప్రాంతములు అక్టోబర్-2019 సంవత్సరములో వరదలు వచ్చిన కారణముగా ముంపుకు గురైనందున సుమారు 3,000 మంది వరద బాధితులను విజయవాడ నగరపాలక సంస్థ పునరావాస కేంద్రములుగా ఏర్పాటు చేయబడిన తాడికొండ సుబ్బారావు స్కూల్, ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం, 14వ డివిజన్ కమ్యూనిటీ హాలు, వాటర్ ప్లాంట్, పటమట లంక స్కూళ్ళకు తరలించుట జరిగినది. కృష్ణా జిల్లా కలెక్టరు వారి ఆదేశముల ప్రకారము వరద బాధితులకు పునరావాస కేంద్రముల నందు భోజన వసతి ది.24-10-2019 నుండి 29-10-2019 వరకు ఏర్పాటు చేయడమైనది. వరద

బాధితులకు అసౌకర్యము కలుగకుండా ది.24-10-2019 నుండి భోజన సదుపాయములు ఏర్పాటు చేయు నిమిత్తము రూ.3,00,000/-లను అడ్వాన్సుగా తీసుకొనడమైనది.

అందుపై, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా, స్థానిక ఏజెన్సీల నుండి పొందిన 3 కొటేషన్ లలో M/s.విజయమేరీ మాతా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు తక్కువ ధరకు కోట్ చేసినందున వారిని వరద బాధితులకు అల్పాహారము రూ.20/-లు, మధ్యాహ్న భోజనము రూ.60/-లు, రాత్రి భోజనం రూ.60/-లకు సప్లై చేయుటకు ఆమోదించడమైనది. M/s.విజయమేరీ మాతా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు ది.24-10-2019 నుండి 29-10-2019 వరకు వరద బాధితులకు భోజనము సప్లై చేసినారని తెలియజేయుచూ రూ.12,46,740/- + GST రూ.62,337/- వెరశి రూ.13,09,077/-లు చెల్లించవలసినదిగా కోరియున్నారు. అందుపై, అడ్వాన్సుగా తీసుకొన్న రూ.3,00,000/-లు ముందుగా వారికి చెల్లించియున్నందున ఇంకనూ రూ.10,09,077/-లు చెల్లించవలసియున్నది.

ది.24-10-2019 నుండి 29-10-2019 వరకు పునరావాస కేంద్రములలో వున్న వరద బాధితులకు భోజన సదుపాయములు ఏర్పాటు చేయుటకు అయిన ఖర్చు రూ.13,09,077/-లను విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేయవలసినదిగా కృష్ణా జిల్లా కలెక్టరు గారికి ది.02-02-2020న గల లేఖ ద్వారా కోరడమైనది. అందుపై, ఎటువంటి ఉత్తర్వులు రానందున కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ ఆఫీసర్ వారి నుండి రీయింబర్సుమెంటు (reimbursement) కు లోబడి M/s.విజయమేరీ మాతా ఎంటర్ ప్రైజస్ వారికి విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి చెల్లింపులు చేయు విషయమై స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-136135/2019)

